# ఆరు కంపెనీలు ఐపిఒకు దరఖాస్తు

**న్యూఢిల్లీ:** ఆరు కంపెనీలు త్వరలో ఐపిఒకు రానున్నాయి. మార్కెట్ నియంత్రణా సంస్థ సెబీకి దరఖాస్తు చేసుకున్న ఈ కంపెనీలు ఐపిఒ ద్వారా సుమారు రూ.2,000 కోట్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి మొత్తం ఆరు కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఈ సంస్థలన్నీ సేకరించిన నిధులతో కంపెనీలను విస్తరించడంతో పాటు తీసుకున్న రుణాలు చెల్లించడం, మూలధనం కోసం వ్యయం చేస్తాయి. ఐపిఒకు దరఖాస్తు చేసుకున్న సంస్థల్లో ఏజీఎస్ ట్రాన్స్‌యాక్ట్ టెక్నాలజీస్, ఎస్‌హెచ్‌కెల్కర్



అండ్ కంపెనీ, శ్రీ శుభమ్ లాజిస్టిక్స్, ప్రిసెసిస్ కామ్‌షాపట్స్ పెన్నార్ ఇంజినీర్డ్ బి ల్డింగ్ సిస్ట మ్స్, ఎస్ఎస్ఐసీఎల్ రిటైల్ సెబికి రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) ఉన్నాయి. సెబి నుంచి అనుమతులు లభించిన వెంటనే ఈ కంపెనలు ఐపిఒకు వస్తాయి. ఈ నెలలోనే ఐనాక్స్ విండ్, ఆడ్‌లాబ్స్ ఎంటర్‌టెయిన్‌మెంట్, ఒర్టెల్ కమ్యూనికేషన్స్ ఐపీవోకు వచ్చాయి. అలాగే మరో ఐదు కంపెనీలు సెబి నుంచి ఫిబ్రవరి నెలలోనే అనుమతి పొంది ఐపిఒకు రానున్నాయి. వాటిలో ఐదు కంపెనీలు యూనీప్రింట్స్ ఇండియా, వీఆర్ఎల్ లాజిస్టిక్స్, పీఎన్‌సీ ఇన్‌ఫ్రాటెక్, ఏసీబీ (ఇండియా) లిమిటెడ్, శ్రీ పుష్కర్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్‌లు ఉన్నాయి.